# స్వప్నవర్ణం



– తాజ్ ప్రసాద్

అనూరాధ టివి వచ్చిన కొత్తల్లోనే అప్పటికి మార్కెట్‌లో వున్న మంచి బ్లాక్ అండ్ వైట్ కొనుక్కుంది. టివిలో వచ్చే ప్రతి కార్యక్రమమూ చూస్తూ టివికే అతుక్కుపోతూ గడపడం మొదలు పెట్టింది. అనురాధకి 'పెళ్ళీ పెటాకులు' లేవు. 'పిల్లాపీచు' లేరు. చిన్ని ఇల్లయినా స్వంత ఇల్లు. తండ్రి రాసిపారేసిన ఆస్తిని పెంచుకుంటూ, అది కరిగిపోకుండా అందులోంచే తీసి ఖర్చు పెట్టుకుంటూ కాలుమీద కాలు వేసుకుని కూర్చుని టివి చూడడం మొదలు పెట్టింది. పుస్తకాలు చదవడం తగ్గించేసింది. సినిమాలకు, నాటకాలకు వెళ్ళడం మానేసింది.

అలా కట్టుకున్న మొగుడికన్నా ఎక్కువగా పూజిస్తూ, కన్న పిల్లల కన్నా (లేడు, లేరు) ఎక్కువగా ప్రేమిస్తూ టి.వి. సన్నిధిలోనే అనూ

రాధ గడపడం మొదలు పెట్టింది.

సంవత్సరాలు గడిచేసరికి కలర్ ట్రాన్స్‌మిషన్ ప్రారంభమయి, కలర్ టి.వి.లు మార్కెట్‌లోకి వచ్చేశాయి.

ఒక పదివేలు మనవి కాదనుకుని రంగుల్లో ఆనందం ఎందుకు పొందకూడదనుకుంది అనూరాధ.

పత్రికలలో రంగుల టెలివిజన్ల గురించి ప్రకటనలు చదివింది. డీలర్ల దగ్గరకు వెళ్ళి వివిధ కంపెనీల కలర్ టెలివిజన్లు చూసింది. పెట్టి చూపించమని కోరి వాటిగురించి అంచనా వేసింది. స్పెషల్ రిడక్షన్ వివరాలు తెలుసుకుంది. వాయిదాల మీద కొనే సదుపాయం వలన ప్రయోజనం కూడా తెలుసుకుంది.

ఆఖరికి ఆలస్యం కాకుండా అందమైన నిర్ణయం తీసుకుని ఆకర్షణీయమైన కలర్ టి.వి. కొనుక్కుని ఇంటికి తెచ్చుకుంది. అయినా పది సంవత్సరాలు తనతోనే వున్న బ్లాక్ అండ్ వైట్ టి.విని విడిచి పెట్టలేదు.

కలర్‌ఫుల్‌గా లైఫ్‌ని గడుపుతున్న అనురాథ ఇంటికి ఒక రోజున పాత స్నేహితురాలు స్మిత వచ్చింది. కాఫీ టిఫిన్ అయి, పిచ్చాపాటి పూర్తయాక "ఎందుకే బ్లాక్ అండ్ వైట్ టి.వి. కొత్త కలర్ టి.వి. కొన్నాక ఎందుకే. అమ్మెయ్య వచ్చు గదా" అడిగింది స్మిత.

"ఆ ఉద్దేశమే ఉంటే ఇది ఇచ్చి కొంత తగ్గించుకుని కలర్ టి.వి. తీసుకునేదాన్ని కదా" అంది అనురాధా.

"మరి సెంటిమెంటా" అడిగింది స్మిత.

"కాదు. బ్లాక్ అండ్ వైట్ ప్రోగ్రామ్స్ చూడడానికి వుంచుకున్నాను" అంది అనూరాధ!

## ఈ వారం అబద్ధాలు

"వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 500 స్థానాలు మావే. కేంద్రంలో అధికారం మాదే"

– బి.జె.పి.నేత ఎం. వెంకయ్యానాయుడు

సేకరణ : ఎస్. జగన్‌మోహన్, సోమల

('ఆంధ్రప్రభ' 19–9–'95)

"తెలుగుదేశం పార్టీకి చెందిన ఏ ఒక్కరినీ టి.డి.ఎల్.పి. నాయకునిగా ప్రకటించరాదని, స్పీకర్‌ని హైకోర్టు ఆదేశించింది"

–18–9–95 సాయంత్రం వార్తలలో

– ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలు.

సేకరణ: గవరాజురాజంరాజు

ఎండుగుంపాలెం, గుంటూరుజిల్లా.

"నేను నిన్న గణేశ్‌ని ధ్యానించాను. బహుశా ఆయన ప్రభావం వల్లకావచ్చు దేశంలో గణేశ్ విగ్రహాలు పాలు త్రాగడం".

– చంద్రస్వామి

సేకరణ : పృథ్వీసాగర్,

పూర్ణానందంపేట, విజయవాడ.

('ఆంధ్రజ్యోతి' 22–9–'95)

"సోనియాగాంధి, పార్టీ వ్యవహారాలలో పాల్గొంటే చాలు, పార్టీకార్యకర్తలలో ఆత్మస్థయిర్యం. పెరుగుతుంది"

సి.డబ్ల్యు.సి.కి. రాసినలేఖలో

– వసంతసాథే

సేకరణ: ఎం. అమరావతి ఐతానగర్, తెనాలి.

('ఆంధ్రప్రభ' 22–9–'95)

### ఉత్తమ అబద్ధం

"నేను ఆస్పత్రిలో స్పృహలేని పరిస్థితిలో వున్నప్పుడు, పరామర్శించడానికి వచ్చిన గవర్నర్ నా రాజీనామా లేఖను లాక్కుని వెళ్ళారు."

మాజీ ముఖ్యమంత్రి

– ఎన్.టి.రామారావు.

సేకరణ : ఎస్. డి. జహీద్

మటన్‌మార్కెట్, కందుకూరు–523 105.

(ఈనాడు 18–9–'95)